# నక్క మరియు ద్రాక్షపండ్లు

ఒకరోజు ఒక నక్కకు బాగా ఆకలి వేసింది. తినడానికి ఏమైనా దొరుకుతుందా అని వెతికింది, కానీ నక్క ఎంత వెతికినా ఎక్కడా ఏమీ దొరకలేదు.

చివరగా నక్క నీరసించి పోయి, ఒక రైతు యొక్కగోడ దగ్గర అలిసి పోయి ఆగింది. ఆ గోడ యొక్క పై భాగాన బాగా పండిన ద్రాక్ష పండ్లను చూసింది.అలాంటి ద్రాక్షను ఎప్పుడు కూడా చూడలేను అని మనసులో అనుకున్నది. ఆ ద్రాక్ష చూడటానికి పెద్దగా, వంకాయ రంగులో తినడానికి సిద్ధంగా ఉన్నాయి.

నక్క ఆ గోడ దగ్గరికి వచ్చి, పండిన ద్రాక్ష పండ్లను అందుకోవడానికి పైకి ఎగిరింది. పైకి ఎగిరిన ప్రతీసారి తన నోరును పెద్దగా తెరిచింది,కానీ అవి అందలేవు. నక్క ఎంత ప్రయత్నించినా విఫలం అయ్యింది.మళ్ళీ మళ్ళీ పైకి ఎగిరిన, వాటిని అందుకోలేకపోయింది.

చివరగా నక్క ఇంతటితో వదిలివేయాలి అని అనుకోని ఇంటికి బయలుదేరింది.ఇంటికి వెళ్తూ మనసులో ఇలా అనుకున్నది, "ఆ ద్రాక్ష ఖచ్చితంగా పుల్లటివై ఉంటాయి" అని.

**కథలోని నీతి:-**

ఏది తనంతటి తానే మనదరికి చేరదు. ప్రయత్న లోపం మాత్రం ఉండకూడదు.

www.msbadi.com

LIVEWORKSHEETS